జడ్జి అవ్వాలంటే?

బీఏ, బీఎల్ చేశాను. ఇంకా లాయర్‌గా ప్రాక్టీస్ చేయడం లేదు. జడ్జిగా స్థిరపడాలనుంది. అందుకు ఏ పరీక్షలు రాయాలి? - వందన

■ బీఎల్ చేసినవారు కనీసం మూడు సంవత్సరాల లా ప్రాక్టీస్‌తో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) నియామక పరీక్ష రాయడానికి అర్హత ఉంటుంది. ఒకవేళ మూడేళ్ల లా ప్రాక్టీస్ అనుభవం లేకపోతే రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ వచ్చేనాటికి బీఎల్ అయి కనీసం మూడేళ్లు పూర్తి అవ్వడంతో పాటు, బీఎల్‌లో 60 శాతం (ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 55%) మార్కులు పొందాలి. న్యాయవాదిగా నమోదై, మూడేళ్ల అనుభవం లేని వారు కూడా ఫ్రెష్ లా గ్రాడ్యుయేట్స్ కేటగిరీ కింద అర్హులే. న్యాయవాదిగా అనుభవం ఉన్నవారందరూ బార్ అసోసియేషన్ నుంచి పొందిన ప్రాక్టీస్ సర్టిఫికెట్‌ను రుజువుగా సమర్పించాలి.

సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఉద్యోగానికి దరఖాస్తు చేయాలంటే న్యాయవాదిగా పనిచేసిన అనుభవం ఉన్నవారికి 23-35 సంవత్సరాల (ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 40 సంవత్సరాలు) వయసు, న్యాయవాదిగా పనిచేసిన అనుభవం లేనివారికి 23- 26 సంవత్సరాల (ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 31 సంవత్సరాలు) వయసు ఉండాలి. సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) రాత పరీక్షకు అర్హత సాధించాలంటే రెండు గంటల వ్యవధిలో 100 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలతో 100 మార్కులకు నిర్వహించే స్క్రీనింగ్ పరీక్ష రాయాలి. ఈ పరీక్షలో కనీసం 40% మార్కులు సాధించినవారి నుంచి ప్రకటించిన ఖాళీల సంఖ్యకు 10 రెట్ల సంఖ్యలో అభ్యర్థులను రాత పరీక్షకు అనుమతిస్తారు. స్క్రీనింగ్ పరీక్ష లో పొందిన మార్కులకు చివరి ఎంపికలో వెయిటేజి ఉండదు. రాత పరీక్ష మూడు పేపర్లు (సివిల్ లాస్, క్రిమినల్ లాస్, ఇంగ్లిష్)గా, ఒక్కో పేపర్‌ను మూడు గంటల వ్యవధిలో, 100 మార్కుల చొప్పున నిర్వహిస్తారు. ఇంగ్లిష్ పరీక్షను క్వాలిఫైయింగ్ పరీక్ష గానే గుర్తించి, మొదటి రెండు పేపర్లలో 200 మార్కులకు అభ్యర్థులు పొందిన మార్కులను మాత్రమే పరిగణనలోకి తీసుకొని, ఇంటర్వ్యూ (వైవా వోస్)కి షార్ట్ లిస్ట్ చేస్తారు. సివిల్ లాస్, క్రిమినల్ లాస్.. రెండు పేపర్లలో కనీసం 60% మార్కులు (ఎస్సీ, ఎస్టీలకు 50%) పొందినవారి నుంచి 1: 3 నిష్పత్తిలో ఇంటర్వ్యూకి పిలుస్తారు. ఇంటర్వ్యూ 30 మార్కులకు ఉంటుంది. మొత్తం 230 మార్కుల్లో అభ్యర్థులు పొందిన మార్కుల ఆధారంగా తుది ఎంపిక జరుగుతుంది.

– ప్రొ. బెల్లంకొండ రాజేశ్‌ఖర్, కెరియర్ కౌన్సెలర్

ఈ కోర్సులపైనా.. ఓ కన్నేయండి!

మనం జీవిస్తున్న సమాచార యుగం (డిజిటల్ ఏజ్)లో రోజూ ఓ కొత్త మార్పు అత్యంత సహజం. నూతనంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలను నేర్చుకోవడం ద్వారా ఉద్యోగాల్లో వేగంగా ఉన్నతిని అందుకునే అవకాశం లభిస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్‌చెయిన్, 5జీ, డేటా సైన్స్.. ఇవన్నీ విద్యార్థులకు కొత్త మార్గాలు అందించేవే. వీటికితోడుగా ఈ కింది కోర్సులనూ వారు పరిశీలించవచ్చు.

టెక్నాలజీ ఎంత కొత్తగా మారుతున్నా టాప్‌లో మాత్రం కొన్నే ఉంటాయి. వాటిలో వచ్చే మార్పులను అందిపుచ్చుకోవడంలోనే మన కెరియర్ అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. ఐటీలో రాణించాలనుకునే విద్యార్థులు నిత్యనూతనంగా అభివృద్ధి చెందుతున్న ఇటువంటి టెక్ కోర్సులను పరిశీలించవచ్చు. మేటి అవకాశాల కోసం వీటిని ఉపయోగించుకోవచ్చు. అవేంటో ఒకసారి చూస్తే..

ఆటోమెటేషన్

టెక్నాలజీ, ప్రోగ్రామ్స్, రోబోటిక్స్‌ను నిర్దేశించిన లక్ష్యసాధన కోసం వినియోగిస్తూ వీలైనంత తక్కువగా మనుషుల ప్రమేయం ఉండేలా ప్రయత్నించడాన్ని ఆటోమెటేషన్ అంటున్నారు. ఇందులో బేసిక్, ప్రాసెస్, ఇంటెలిజెంట్ అనే స్థాయిభేదాలు ఉన్నాయి. 'బేసిక్'లో సులభమైన, మళ్లీ మళ్లీ చేసే లాంటి చిన్న పనులను ఆటోమేట్ చేస్తారు. 'ప్రాసెస్'లో కాస్త క్లిష్టమైన ప్రక్రియలు అంచెలవారీగా ఉంటాయి. 'ప్రాసెస్ మైనింగ్, వర్క్‌ఫ్లో ఆటోమెటేషన్, బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్' వంటివి ప్రాసెస్ ఆటోమేటేషన్‌కు చక్కటి ఉదాహరణలు. అన్నింటికంటే ఉన్నతశ్రేణి ఆటోమెటేషన్ 'ఇంటెలిజెంట్'. ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ వంటి అంశాల సాయంతో పనిచేస్తుంది.

● భవిష్యత్తులో ఆటోమెటేషన్‌కు ఉండే ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. దీని వల్ల పాత ఉద్యోగాల తీరు మారిపోవడంతోపాటు కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ఆటోమెటేషన్ ప్రక్రియలను అభివృద్ధి చేసి, నిర్వహించి, సమస్యలను పరిష్కరించేందుకు నైపుణ్యం కలిగిన ఉద్యోగులు అవసరం అవుతారు. అందువల్ల ఇక్కడ ఎన్నో అవకాశాలు లభించే వీలుంది.

ఎడ్జ్ కంప్యూటింగ్

డేటా ఉత్పన్నమైనచోటికి అత్యంత సమీపంగా దాన్ని ప్రాసెస్ చేసేందుకు అవకాశం కల్పించే ప్రక్రియ ఇది. క్లౌడ్ కంప్యూటింగ్‌లో ఉన్న చిన్న చిన్న ఇబ్బందులను అధిగమించేందుకు ఇదొక ఉత్తమ ప్రత్యామ్నాయంగా మారింది. వినియోగదారుడికి చేరువలో ఉన్న నెట్‌వర్క్స్, డివైజ్‌లతో కలిసి పనిచేస్తుంది. సంప్రదాయ కంప్యూటింగ్ పద్ధతులతో పోలిస్తే ఇది అదనపు ప్రయోజనాలు చేకూర్చగలదు. సొంతంగా నడిచే కార్లు, రోబోట్లు, స్మార్ట్ పరికరాలు వంటి చోట్ల దీన్ని అధికంగా ఉపయోగిస్తున్నారు. 'ఎడ్జ్ డివైజెస్, నెట్‌వర్క్ ఎడ్జ్, ఆన్ ప్రిమైసిస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' అనే కాంపొనెంట్స్‌తో ఇది పనిచేస్తుంది.

● దీని ద్వారా ఎడ్జ్ నెట్‌వర్క్, ఇంజినీర్, ఆర్కిటెక్ట్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, సొల్యూషన్ ఆర్కిటెక్ట్, సెక్యూరిటీ స్పెషలిస్ట్.. వంటి అనేక కెరియర్లలోకి వెళ్లవచ్చు.

క్వాంటమ్ కంప్యూటింగ్

సంప్రదాయ కంప్యూటింగ్‌తో పోలిస్తే క్వాంటమ్ కంప్యూటింగ్ విభిన్నమైనది. ఇది క్వాంటమ్ థియరీలను ఉపయోగించి సమస్యలను పరిష్కరించడంతోపాటు క్వాంటమ్ మోడళ్లను రన్ చేస్తుంది. దీని గురించి నేర్చుకునేందుకు క్యూబిట్స్, సూపర్ పొజిషన్, ఎన్‌టాంగిల్‌మెంట్, క్వాంటమ్ ఇంటర్‌ఫియరెన్స్ వంటివన్నీ తెలుసుకోవాలి. ఇది సోర్స్ ఏదైనా కానీ సమాచారాన్ని త్వరగా క్వెరీ, మానిటర్, అనలైజ్ చేసేందుకు వీలు కలిగిస్తుంది. బ్యాంకింగ్-ఆర్థిక రంగంలో దీన్ని అధికంగా ఉపయోగిస్తున్నారు.

● సాధారణ కంప్యూటర్లు డేటాను బైనరీ బిట్స్‌లా మార్చుకుంటాయి. కానీ క్వాంటమ్ కంప్యూటర్లు దీన్ని క్యూబిట్స్‌గా మార్చుకుని ప్రాసెస్ చేస్తాయి. ఇందులో అభ్యర్థులు సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, క్రయోజనిక్ ఇంజినీర్లుగానూ.. కంట్రోల్, ఎర్రర్ కనెక్షన్, అల్గారిథమ్ రిసెర్చర్లు గానూ రాణించే అవకాశం ఉంటుంది.

ఆగ్‌మెంటెడ్ - వర్చువల్ రియాలిటీ

వర్చువల్ రియాలిటీ (వీఆర్), ఆగ్‌మెంటెడ్ రియాలిటీ (ఏఆర్), ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (ఈఆర్).. సరికొత్త టెక్ ట్రెండ్స్‌గా చెప్పవచ్చు. ఏఆర్ వర్చువల్ ప్రపంచాన్ని అభివృద్ధి చేస్తే.. వీఆర్ అందులో యూజర్‌ను మరింత మమేకం చేస్తుంది. డిజిటల్ సమాచారానికి యూజర్ ఎన్విరాన్‌మెంట్‌ను రియల్‌టైమ్‌లో ఇంటిగ్రేట్ చేస్తూ ఇవి పనిచేస్తాయి. సహజ వాతావరణాన్ని విజువల్‌గా చూపిస్తాయి. ఇందులో 3డీ కాంపొనెంట్స్ ప్రధాన భూమిక పోషిస్తాయి.

ఐవోటీ

టెక్ వస్తువులకు సంబంధించిన నెట్‌పర్క్‌ను, ఒకదానితో ఒకటి అనుసంధానమై పనిచేసే సామర్థ్యాన్ని ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అంటున్నారు. సెన్సార్లు, సాఫ్ట్‌వేర్లు, ఇతర టెక్నాలజీలతో కలిసి పనిచేయడం, డేటాను వివిధ సిస్టమ్స్‌తో అనుసంధానం చేయడం ఇందులో భాగం. సాధారణంగా ఇంట్లో వాడే వస్తువుల నుంచి.. పరిశ్రమల్లో ఉపయోగించే పెద్దపెద్ద యంత్రాల వరకూ దీని అవసరం ఉంటుంది. గత రెండు దశాబ్దాలుగా ఐవోటీ మానవ జీవితంలో అత్యంత ముఖ్యమైన టెక్నాలజీగా ఎదుగుతూ వస్తోంది.

● దీనితో డేటా అనలిటిక్స్, నెట్‌వర్క్ - నెట్‌వర్కింగ్ ఫ్రేక్చర్, సెక్యూరిటీ, హార్డ్‌వేర్ అండ్ డివైజెస్, యూజర్ ఇంటర్‌ఫేస్, సెన్సర్స్ - యాక్యురేటర్ ప్రొఫెషనల్, ఎంబెడెడ్ ప్రోగ్రామ్స్ ఇంజినీర్ వంటి పలు విభాలుగా కెరియర్ ఎంచుకునే వీలుంది.

ఎలా?: ఐటీలో ఏం నేర్చుకోవాలన్నా ఉత్తమ ఆఫ్‌లైన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ప్రముఖ ఐటీ సంస్థలతోపాటు వివిధ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్ వీటిని విద్యార్థుల కోసం అందుబాటులో ఉంచుతున్నాయి. యుడెమీ, సింప్లీలెర్న్, కోర్సెరా, స్కిల్‌షేర్.. ఇలా ఎక్కడైనా నచ్చిన కోర్సును ఎంచుకుని చేరవచ్చు.

● విద్యా, ఉద్యోగ, వినోద తదితర అనేక రంగాల్లో దీంతో చాలా ఉపయోగాలున్నాయి. ఈ టెక్నాలజీని ఆరోగ్యం, రక్షణ, గ్యాస్ అండ్ ఆయిల్, పర్యటకం, మార్కెటింగ్ వంటి అనేక చోట్ల వినియోగిస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్లెట్లు, గ్లాసెస్ వంటి అనేక రూపాల్లో ఈ టెక్నాలజీ లభిస్తోంది. గేమింగ్, నేవిగేషన్, టూల్స్ అండ్ మెజర్‌మెంట్, ఆర్కిటెక్చర్, మిలిటరీ, ఆర్కియాలజీ వంటి అంశాల్లోనూ దీన్ని అధికంగా వినియోగిస్తున్నారు. మెటా, ఆపిల్, గూగుల్ వంటి ప్రముఖ సంస్థలు ఇప్పటికే ఏఆర్/వీఆర్ కింద ఉద్యోగ ప్రకటనలు విడుదల చేస్తున్నాయి. ఇది ఆసక్తి కలిగిన విద్యార్థులు కచ్చితంగా దృష్టి సారించాల్సిన రంగం.

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

డేటా సైన్స్
సంస్థ: అల్మాబెటర్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 30
అర్హతలు: అమెజాన్ వెబ్ సర్వీసెస్, డీప్ లెర్నింగ్, మైక్రోసాఫ్ట్ అజ్యూర్, పవర్ బీఐ, పైతాన్, ఎస్‌క్యూఐ, టాబ్లూ నైపుణ్యాలు
☛ internshala.com/i/fcef30

వీడియో ఎడిటింగ్
సంస్థ: సన్‌బేస్ డేటా
స్టైపెండ్: నెలకు రూ.30,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 30
అర్హతలు: అడోబ్ ప్రీమియర్ ప్రో, ఫైనల్ కట్ ప్రో నైపుణ్యాలు
☛ internshala.com/i/bcb733

కంటెంట్ రైటింగ్
సంస్థ: ఓయెల్యాబ్స్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 6
అర్హతలు: బ్లాగింగ్, క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎస్ఈఓ నైపుణ్యాలు
☛ internshala.com/i/5d917d

సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్
సంస్థ: తాయా జ్యూవెల్లరీ
స్టైపెండ్: నెలకు రూ.7,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 6
అర్హతలు: కంటెంట్ రైటింగ్, డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్, ఎస్ఈఎం, ఎస్ఈఓ నైపుణ్యాలు
☛ internshala.com/i/e1e2fc

సబ్జెక్ట్ మేటర్ ఎక్స్‌పర్ట్
సంస్థ: ఫిజిక్స్ వాలా
స్టైపెండ్: నెలకు రూ.12,000-16,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 6
అర్హతలు: కెమిస్ట్రీ, ఇంగ్లిష్ రాయడం, మేథమెటిక్స్, ఫిజిక్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/ae10b0

వర్డ్‌ప్రెస్ డెవలప్‌మెంట్
సంస్థ: ట్రైలుక్స్ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.3,000-4,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 6
అర్హతలు: మైఎస్‌క్యూఎల్, పీహెచ్‌పీ, వర్డ్‌ప్రెస్
☛ internshala.com/i/54f236

హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్ఆర్)
సంస్థ: క్యూర్ అండ్ కేర్ వెల్‌నెస్
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 6
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
☛ internshala.com/i/abba3e

జర్నలిజం
సంస్థ: జెమా ఎడ్యుకేషన్ టెక్నాలజీ
స్టైపెండ్: నెలకు రూ.1,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 28
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, రిపోర్ట్ రైటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/1798a3

తొలి నెల నుంచే లక్ష జీతం!

కేంద్ర సంస్థల్లో జియో సైంటిస్ట్ పోస్టుల భర్తీకి యూపీఎస్‌సీ ప్రకటన విడుదల చేసింది. నిర్దేశిత విభాగాల్లో పీజీ ఉన్నవారు వీటికి దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష, ఇంటర్వ్యూలతో నియామకాలుంటాయి. ఎంపికైనవారు గ్రూప్ ఎ హోదాతో జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ), మినిస్ట్రీ ఆఫ్ మైన్స్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు, మినిస్ట్రీ ఆఫ్ వాటర్ రిసోర్సెస్... తదితర విభాగాల్లో ఆకర్షణీయ వేతనంతో విధులు నిర్వర్తించవచ్చు.

జియోసైంటిస్ట్ పోస్టుల భర్తీకి యూపీఎస్‌సీ ఏటా ప్రకటనలు విడుదల చేస్తోంది. వీరికి లెవెల్-10 వేతనాలు చెల్లిస్తారు. ఉన్నత హోదాతో పాటు మొదటి నెల నుంచే రూ.లక్షకు పైగా జీతం అందుకోవచ్చు. స్టేజ్-1 ప్రిలిమినరీ, స్టేజ్-2 మెయిన్స్, స్టేజ్-3 ఇంటర్వ్యూలతో నియామకాలు చేపడతారు. పీజీ స్థాయిలో సంబంధిత సబ్జెక్టులపై గట్టి పట్టు ఉన్నవారు పరీక్షలో విజయం సాధించవచ్చు. జియో సైంటిస్ట్ పాత ప్రశ్నపత్రాలు, ఆ సబ్జెక్టుల్లో నెట్ ప్రశ్నపత్రాలు సాధనకు బాగా ఉపయోగపడతాయి.

కేంద్ర సంస్థల్లో జియోసైంటిస్ట్ కొలువులు

స్టేజ్-1
ప్రిలిమినరీ (స్టేజ్-1) ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ తరహాలో వస్తాయి. ఓఎంఆర్ పత్రంపై సమాధానాలు గుర్తించాలి. ప్రశ్నపత్రం ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది. మొత్తం 400 మార్కులకు ప్రశ్నలు వస్తాయి. ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. వీటిలో పేపర్-1 జనరల్ స్టడీస్‌కు వంద మార్కులు. ఈ పేపర్ అభ్యర్థులందరికీ ఉమ్మడిగా నిర్వహిస్తారు. పేపర్-2 దరఖాస్తు చేసుకున్న పోస్టు ప్రకారం ఉంటుంది. జియాలజిస్ట్, హైడ్రో జియాలజిస్ట్ పోస్టులకు జియాలజీ/హైడ్రో జియాలజీ విభాగం నుంచి ప్రశ్నలు వస్తాయి. జియో ఫిజిసిస్ట్, జియోఫిజిక్స్ పోస్టులకు జియో ఫిజిక్స్ నుంచి వీటిని అడుగుతారు. కెమిస్ట్, కెమికల్ పోస్టులకు కెమిస్ట్రీ నుంచి ప్రశ్నలు వస్తాయి. పేపర్-2 సంబంధిత సబ్జెక్టులో 300 మార్కులకు నిర్వహిస్తారు. పేపర్-1, పేపర్-2 ఒక్కో ప్రశ్నపత్రం వ్యవధి 2 గంటలు. తప్పు సమాధానాలకు ఆ ప్రశ్నకు కేటాయించిన మార్కుల నుంచి మూడో వంతు తగ్గిస్తారు. ప్రిలిమినరీ రెండు పేపర్లలోనూ అర్హత మార్కులు సాధించినవారి జాబితా నుంచి మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం విభాగాల వారీ ఖాళీలకు 6 లేదా 7 రెట్ల సంఖ్యలో అభ్యర్థులను ప్రధాన పరీక్షకు అవకాశమిస్తారు.

స్టేజ్-2
ఇది డిస్క్రిప్టివ్ తరహా. ప్రశ్నపత్రం ఆంగ్లంలో ఉంటుంది. సమాధానాలూ ఆ భాషలోనే రాయాలి. మెయిన్స్‌లో అభ్యర్థి దరఖాస్తు చేసుకున్న విభాగం నుంచి 3 పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్‌కూ 200 చొప్పున 600 మార్కులకు స్టేజ్-2 నిర్వహిస్తారు. ఒక్కో పేపర్‌కూ 3 గంటల వ్యవధి. స్టేజ్-2లో అర్హత సాధించినవారి జాబితా నుంచి విభాగాలవారీ మొత్తం ఖాళీలకు రెట్టింపు సంఖ్యలో అభ్యర్థులను స్టేజ్-3కి ఆహ్వానిస్తారు.

స్టేజ్-3
ఇంటర్వ్యూకు 200 మార్కులు కేటాయించారు. కనీస అర్హత మార్కుల నిబంధన లేదు. అభ్యర్థులు సంబంధిత పోస్టులకు తగినవారా లేదా గమనిస్తారు. నాయకత్వ లక్షణాలతోపాటు ఇతర సామర్థ్యాలను అంచనా వేసి మార్కులు కేటాయిస్తారు. అభ్యర్థులు అన్ని దశల్లోనూ సాధించిన మొత్తం మార్కుల ఆధారంగా మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం తుది నియామకాలు చేపడతారు.

ముఖ్య సమాచారం

మొత్తం ఖాళీలు: 56. (కేటగిరీ 1 జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో.. 34 జియాలజిస్ట్, 1 జియోఫిజిసిస్ట్, 13 కెమిస్ట్ పోస్టులు, కేటగిరీ 2 సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డులో.. 4 హైడ్రో జియాలజిస్టు, 2 కెమికల్, 2 జియో ఫిజిక్స్ పోస్టులు)
అర్హత: జియాలజిస్ట్ పోస్టులకు పీజీలో జియాలజీ /అప్లయిడ్ జియాలజీ/ ఇంజినీరింగ్ జియాలజీ/ మెరైన్ జియాలజీ/ ఎర్త్ సైన్స్/ ఓషనోగ్రఫీ/ జియోకెమిస్ట్రీ...తదితర కోర్సులు చదువుకున్నవారు అర్హులు. కెమిస్ట్, కెమికల్ పోస్టులకు ఎమ్మెస్సీ కెమిస్ట్రీ/ అప్లయిడ్ కెమిస్ట్రీ/ ఎనలిటికల్ కెమిస్ట్రీ చదివినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. హైడ్రో జియాలజీ ఖాళీలకు పీజీలో జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ/ మెరైన్ జియాలజీ/ హైడ్రో జియాలజీ చదివినవారు అర్హులు. జియో ఫిజిక్స్, జియో ఫిజిసిస్ట్ పోస్టులకు ఎమ్మెస్సీ అప్లయిడ్ ఫిజిక్స్/ జియో ఫిజిక్స్/ అప్లయిడ్ జియో ఫిజిక్స్/ మెరైన్ జియోఫిజిక్స్ కోర్సులవారు అర్హులు.
వయసు: జనవరి 1, 2024 నాటికి గరిష్ఠంగా 32 ఏళ్లు మించరాదు. అంటే జనవరి 2, 1992 - జనవరి 1, 2003 మధ్య జన్మించినవారు అర్హులు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10 (సాయంత్రం 6 గంటల వరకు).
ఫీజు: మహిళలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు రుసుము చెల్లించనవసరం లేదు. మిగిలినవారికి రూ.200.
ప్రిలిమినరీ పరీక్ష తేదీ: ఫిబ్రవరి 18
మెయిన్ పరీక్ష: జూన్ 22న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రం: హైదరాబాద్
వెబ్‌సైట్: https://upsc.gov.in/

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

ఎయిమ్స్‌లో గ్రూప్ బి, సి పోస్టులు
పశ్చిమబెంగాల్‌లోని కళ్యాణికి చెందిన ఎయిమ్స్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
పోస్టులు: అసిస్టెంట్ స్టోర్స్ ఆఫీసర్, డైటీషియన్, జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్, మెడికల్ సోషల్ సర్వీస్ ఆఫీసర్, టెక్నీషియన్, క్యాషియర్, ఎల్‌డీసీ, స్టెనోగ్రాఫర్, యూడీసీ తదితరాలు. **అర్హత:** పోస్టును అనుసరించి 12వ తరగతి/ 10+2/ బ్యాచిలర్స్ డిగ్రీ/ డిప్లొమా/ఇంజినీరింగ్ డిగ్రీ/ పీజీ డిగ్రీ/ పీజీ డిప్లొమా/మాస్టర్స్ డిగ్రీ.
వయసు: 18-35 ఏళ్లు ఉండాలి.
ఎంపిక: స్కిల్‌టెస్ట్/ కంప్యూటర్ ఆధారిత పరీక్షలో మెరిట్ ద్వారా.
దరఖాస్తు ఫీజు: రూ.1000.
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా.
దరఖాస్తుకు చివరి తేదీ: ఉద్యోగ ప్రకటన వెలువడిన 30 రోజుల్లోపు.
వెబ్‌సైట్: aiimskalyani.edu.in/recruitments/

పోస్టులు 120

ఉడుపి కొచ్చిన్ షిప్‌యార్డ్‌లో..
కర్ణాటకలోని ఉడుపి కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (యూసీఎస్ఎల్) కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 34 **పోస్టులు:** సూపర్‌వైజర్లు, ఆఫీస్ అసిస్టెంట్, బూత్ ఆపరేటర్లు. **విభాగాలు:** క్వాలిటీ కంట్రోల్, హెచ్ఎస్ఈ, ఫ్యాబ్రికేషన్, వెల్డింగ్, ఔట్‌ఫిట్ తదితరాలు. **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో ఐటీఐ/ బ్యాచిలర్స్ డిగ్రీ/ ఇంజినీరింగ్ డిప్లొమా.
అనుభవం: 2-15 ఏళ్ల పని అనుభవం ఉండాలి. **వయసు:** 30-45 ఏళ్లు ఉండాలి. **ఎంపిక:** షార్ట్‌లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా.
దరఖాస్తుకు చివరి తేదీ: 10.10.2023.
వెబ్‌సైట్: https://udupicsl.com/

పోస్టులు 34

ఎన్ఎస్ఐసీఎల్‌లో మేనేజర్లు
నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ఎస్ఐసీఎల్) కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
పోస్టులు: జనరల్ మేనేజర్, చీఫ్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్. **అర్హత:** పోస్టును అనుసరించి ఎల్ఎల్‌బీ/ బీఈ/ బీటెక్/ గ్రాడ్యుయేషన్/ సీఏ/ సీఎంఏ/ ఎంబీఏ.
అనుభవం: 3-17 ఏళ్ల పని అనుభవం ఉండాలి. **వయసు:** 31-47 ఏళ్లు ఉండాలి.
ఎంపిక: రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు ఫీజు: రూ.1500.
దరఖాస్తు: ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా.
చిరునామా: Senior General Manager Human Resources The National Small Industries Corporation Limited "NSIC Bhawan" Okhla Industrial Estate New Delhi - 110020.
దరఖాస్తుకు చివరి తేదీ: 06.10.2023
వెబ్‌సైట్: www.nsic.co.in/career/careers

పోస్టులు 30

ఆర్మీ పబ్లిక్ స్కూల్-గోల్కొండలో..
హైదరాబాద్‌లోని గోల్కొండకు చెందిన ఆర్మీ పబ్లిక్ స్కూల్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 14 **పోస్టులు:** టీజీటీ, యూడీసీ, పీఆర్‌టీ, కంప్యూటర్ ల్యాబ్ అసిస్టెంట్, సైన్స్ ల్యాబ్ అటెండెంట్ తదితరాలు. **అర్హత:** పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ 10+2/ గ్రాడ్యుయేషన్/ పీజీ .
అనుభవం: 0-5 ఏళ్ల పని అనుభవం ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా.
చిరునామా: ఆర్మీ పబ్లిక్ స్కూల్, గోల్కొండ, ఇబ్రహింబాగ్ పోస్ట్, హైదరాబాద్ 500031.
దరఖాస్తుకు చివరి తేదీ: 10.10.2023
వెబ్‌సైట్: www.apsgolconda.edu.in/

పోస్టులు 14

అప్రెంటిస్‌షిప్

టీఐఎఫ్ఆర్-ముంబయిలో..
ముంబయిలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్ (టీఐఎఫ్ఆర్) కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 09 **విభాగాలు:** టర్నర్, మెషినిస్ట్, కార్పెంటర్, వెల్డర్, ఫిట్టర్, పెయింటర్ తదితరాలు. **అర్హత:** సంబంధిత స్పెషలైజేషన్‌లో కనీసం 60 శాతం మార్కులతో ఐటీఐ ఉత్తీర్ణత. **వయసు:** 28 ఏళ్లు ఉండాలి.
స్టైపెండ్: నెలకు రూ.18500.
ఎంపిక: అకడమిక్ మార్కుల మెరిట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
ఇంటర్వ్యూ వేదిక: టీఐఎఫ్ఆర్, 1 హోమీబాబా రోడ్, నేవీ నగర్, కొలబ, ముంబయి 400005.
ఇంటర్వ్యూ తేదీ: 16.10.2023.
సమయం: ఉదయం 9 గంటల నుంచి. **వెబ్‌సైట్:** https://tifrrecruitment.tifrh.res.in/applicants/

పోస్టులు 9